## మంత్రి కేటీఆర్‌ను కలిసిన అయూబ్ పాషా

మరిపెడ, నవంబర్ 5: బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు, మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్‌ను ఆదివారం హైదరాబాద్‌లో జిల్లా మైనార్టీ నాయకుడు అయూబ్ పాషా మర్యాదపూర్వకంగా కలిశారు. ముస్లింల సంక్షేమానికి సీఎం కేసీఆర్ ప్రభుత్వం చేస్తున్న కృషి హర్షణీయమన్నారు. బీఆర్ఎస్‌కు రుణపడి ఉంటామని, ఈ సందర్భంగా తెలిపినట్లు అయూబ్‌పాషా తెలిపారు.



మంత్రి కేటీఆర్‌తో అయూబ్ పాషా



ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న అజ్మీరా రెడ్డి, నాయకులు

## తండాలను జీపీలుగా చేసిన ఘనత కేసీఆర్‌దే

**ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు అజ్మీరా రెడ్డి**

మరిపెడ, నవంబర్ 5: సమైక్య పాలనలో గిరిజన తండాలు వివక్షకు గురై అభివృద్ధికి నోచుకోలేదని, స్వరాష్ట్రంలో సీఎం కేసీఆర్ సారథ్యంలో 500 జనాభా కలిగిన 3200లకు పైగా గిరిజన తండాలు ప్రత్యేక గ్రామ పంచాయతీలుగా మార్చినట్లు ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు అజ్మీరా రెడ్డి అన్నారు. మండలంలోని బావోజీగూడెం గ్రామంలో ఆదివారం ఎన్నికల మ్యానిఫెస్టోలోని పథకాలపై ప్రజలకు వివరించారు. రేషన్‌కార్డు ఉన్న వారికి సన్నబియ్యం, అర్హులకు రూ.400కే వంటగ్యాస్, రైతుబంధు రూ.16వేలు, ఆసరా రూ.5016, దివ్యాంగుల పింఛన్ రూ.6016కు పెంచుతున్నట్లు పేర్కొన్నారు. కేసీఆర్ బీమా రూ.5లక్షలు, ఆరోగ్యశ్రీ వైద్యసేవల పరిమితి రూ.15లక్షలకు పెంచనున్నట్లు చెప్పారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండే రెడ్యానాయక్‌తోనే నియోజకవర్గంలోని తండాల్లో ప్రగతి జరుగుతున్నదని, కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించుకోవాల్సిన అవసరం ఉందన్నారు.

## *పథకాలకు ఆకర్షితులపై బీఆర్ఎస్‌లో చేరికలు*

బీఆర్ఎస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమం, అభివృద్ధికి ఆకర్షితులై కాంగ్రెస్, బీజేపీలకు చెందిన పలువురు కార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీలో చేరినట్లు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్‌రావు తెలిపారు. ఆదివారం మున్సిపల్ కేంద్రంలో వీ సురేశ్ కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్‌లో చేరాడు. ఈ సందర్భంగా నవీన్‌రావు మాట్లాడుతూ..ఎన్నికల సమయంలో మాత్రమే కాంగ్రెస్, బీజేపీ నాయకులు గ్రామాల్లో కనిపిస్తారని, ఎన్నికల అనంతరం ముఖం చాటేస్తారని ఎద్దేవా చేశారు. నిత్యం ప్రజలతో మమేకమై పనిచేసే వారితోనే ఉండాలని కోరారు. రైతుబంధు సమితి సభ్యుడు పానుగోత్ వెంకన్న పాల్గొన్నారు.



కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నవీన్‌రావు



రైతులకు అవగాహన కల్పిస్తున్న విద్యార్థులు

## తేనెటీగల పెంపకంపై అవగాహన

కమలాపూర్, నవంబర్5: మండలంలోని శంభునిపల్లి గ్రామంలో తేనెటీగల పెంపకంపై ఎస్ఆర్ వ్యవసాయ యూనివర్సిటీ విద్యార్థులు ఆదివారం రైతులకు అవగాహన కల్పించారు. గ్రామీణ వ్యవసాయ కృషి అనుభవ కార్యక్రమంలో భాగంగా తేనెటీగల పెంపకంలో తక్కువ పెట్టుబడితో అధిక రాబడి వస్తుందన్నారు. తేనె మాత్రమే కాకుండా తేనెటీగ సంబంధిత పదార్థాలను రాబట్టుకోవచ్చని సూచించారు. తేనెటీగల పరాగ సంపర్కం వల్ల పంట ఉత్పత్తి కూడా చేసుకోవచ్చని వివరించారు. సర్పంచ్ పెండ్యాల రవీందర్‌రెడ్డి, డాక్టర్ రాథోడ్ లాల్ సింగ్, విద్యార్థులు కావ్య, ప్రణిత, కీర్తి, శ్రీజ, సాత్విక, సాయిసుధ పాల్గొన్నారు.

# రెడ్యానాయక్ గెలుపుతోనే నియోజకవర్గ అభివృద్ధి

- కాంగ్రెస్, బీజేపీ నాయకుల మాయమాటలు నమ్మి మోసపోవద్దు
- పార్టీ రాష్ట్ర నాయకుడు రవి, కురవి సొసైటీ చైర్మన్ గోవర్ధన్‌రెడ్డి
- గ్రామగ్రామానా ఇంటింటా ఎన్నికల ప్రచారం
- పాల్గొన్న ప్రజాప్రతినిధులు, నాయకులు



కురవి: మ్యానిఫెస్టో కరపత్రాలు అందిస్తూ ఇంటింటా ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

కురవి, నవంబర్ 5: బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే రెడ్యానాయక్ గెలుపుతోనే డోర్నకల్ నియోజకవర్గ అభివృద్ధి జరిగిందని పార్టీ రాష్ట్ర నాయకుడు గుగులోత్ రవి, కురవి సొసైటీ చైర్మన్ దొడ్డ గోవర్ధన్‌రెడ్డి, నూతక్కి నర్సింహారావు అన్నారు. ఆదివారం మండల కేంద్రం, చీమ్లా తండా గ్రామ పంచాయతీలో రెడ్యానాయక్ విజయాన్ని కాంక్షిస్తూ వేర్వేరుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. 'ఇంటి ముందు అభివృద్ధి–కంటి ముందు అభ్యర్థి' నినాదంతో ముందుకు సాగారు. ప్రతిపక్షాలు అమలు కాని హామీలతో ప్రజలను గందరగోళానికి గరి చేస్తున్నాయని, ఓట్ల కోసం వచ్చే వలసవాదులకు బుద్ధి చెప్పాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ భూక్యా మంగీలాల్, ఉపసర్పంచ్ ధరావత్ వెంకన్న, ఆర్‌బీఎస్ గ్రామ కన్వీనర్ భూక్యా చింగ్యానాయక్, భూక్యా సుందర్, భూక్యా శ్రీను, భద్రు, ఈర్యా, హచ్చ, వెంకన్న, బాలు, కురవి ఉపసర్పంచ్ సంగెం భరత్, బాదె నాగయ్య, శ్రీను, కిన్నెర మల్లయ్య, ఇరుగు వెంకన్న, దడిగెల రవి, వినయ్, వినోద్, మహేశ్, ఉపేందర్ పాల్గొన్నారు.

***బీఆర్ఎస్‌తోనే ప్రజలకు సంక్షేమం***

డోర్నకల్, నవంబర్ 5: బీఆర్ఎస్ పార్టీతోనే అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందుతున్నాయని పార్టీ మండల ఎస్టీ సెల్ ప్రధాన కార్యదర్శి అంగోత్ లచ్చు అన్నారు. ఆదివారం కొత్త తండాలో సీఎం కేసీఆర్ ప్రకటించిన ఎన్నికల మ్యానిఫెస్టో వివరిస్తూ ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అభివృద్ధి, సంక్షేమంలో తెలంగాణ దేశంలోనే నంబర్ వన్ స్థానంలో ఉందన్నారు. ఎమ్మెల్యే ధరంసోత్ రెడ్యానాయక్ గెలుపునకు ప్రతి కార్యకర్త సైనికుడిలా పని చేయాలన్నారు. కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. కార్యక్రమంలో నాయకులు అంగోత్ రమేశ్, భద్రు, రాంచంద్రు, రాజేశ్, నరేశ్, లాక్కు తదితరులు పాల్గొన్నారు.



డోర్నకల్: కొత్తతండాలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న పార్టీ నాయకులు

# చిన్నగూడూరులో విస్తృత ప్రచారం

చిన్నగూడూరు: మండల కేంద్రంతో పాటు ఉగ్గంపల్లి గ్రామంలో బీఆర్ఎస్ నాయకులు రెడ్యానాయక్ గెలుపు కోరుతూ ఆదివారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేయాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా పార్టీ మండల అధ్యక్షుడు రాంసింగ్ మాట్లాడుతూ.. నియోజకవర్గంలో ప్రతి గ్రామానికి అంతర్గత రోడ్లు, తాగు నీరు అందించిన రెడ్యానాయక్‌ను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు కొమిరెల్లి మల్లేశ్, యాకి, అంబరీష, ధారాసింగ్, చెన్నయ్య, శ్రీరాములు పాల్గొన్నారు.



ఉగ్గంపల్లిలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

# కుట్టు మిషన్ శిక్షణ ముగింపు

నడికూడ, నవంబర్ 5 : మండలంలోని చర్లపల్లి గ్రామంలో అరవిందో ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో మహిళలకు ఇచ్చిన కుట్టు మిషన్ శిక్షణ ముగింపు కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ మండల అధ్యక్ష, కార్యదర్శులు దురిశెట్టి చంద్రమౌళి, నందికొండ గణపతిరెడ్డి మాట్లాడుతూ నెల రోజులుగా భోజన వసతి కల్పిస్తూ మహిళలకు కుట్టు మిషన్ శిక్షణ అందించినట్లు తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం మహిళా సాధికారత కోసం అనేక సంక్షేమ పథకాలను చేపడుతోందన్నారు. కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్కులో మహిళలకు పెద్ద మొత్తంలో ఉపాధి అవకాశాలను కల్పిస్తున్నట్లు వివరించారు. ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి స్వయం సహాయక బృందాలు, మహిళలు కోసం సౌకర్యవంతమైన మహిళా భవనాలను ఏర్పాటు చేశారన్నారు. కార్యక్రమంలో దళిత బంధు మండల కోఆర్డినేటర్ కోడెపాక కరుణాకర్, సమన్వయ కమిటీ సభ్యులు భీముడి నాగిరెడ్డి, నందికొండ జయపాల్‌రెడ్డి, యూత్ అధ్యక్షుడు బొల్లారం అనిల్, దోమ పవన్, దురిశెట్టి వెంకటేశ్ పాల్గొన్నారు.



చర్లపల్లిలో కుట్టు మిషన్ శిక్షణ ముగింపు కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు, మహిళలు

## ఎల్‌బీనగర్‌లో ఉచిత వైద్య శిబిరం

పోచమ్మమైదాన్, నవంబర్ 5: ఇంజినీరింగ్ విద్యార్థి తుమ్మ జయసింహారెడ్డి జ్ఞాపకార్థం శరత్ మా క్రివిజన్ కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో 13వ డివిజన్ ఎల్‌బీ నగర్‌లో ఆదివారం ఏర్పాటు చేసిన ఉచిత నేత్ర వైద్య శిబిరాన్ని కార్పొరేటర్ సురేశ్‌కుమార్ జోషి ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థి స్మారకార్థం కుటుంబ సభ్యులు సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. దాతల సహకారాన్ని ప్రజలు వినియోగించుకోవాలని కోరారు. తుమ్మ శ్రీధర్‌రెడ్డి, జైపాల్‌రెడ్డి, తుమ్మ ప్రభాకర్‌రెడ్డి, శ్రీకాంత్ పాల్గొన్నారు.

***నేడు ఆటోనగర్‌లో కార్మికులకు..***

పోచమ్మమైదాన్: కామన్ సర్వీస్ సెంటర్ ఆధ్వర్యంలో వరంగల్ ఆటోనగర్‌లో సోమవారం ఉదయం 6 నుంచి సాయంత్రం 6 గంటల వరకు ఉచిత వైద్య శిబిరం నిర్వహించనున్నారు. ఆటోనగర్‌లో పని చేస్తున్న కార్మికులు లేబర్ కార్డు, ఆధార్ కార్డు తీసుకొచ్చి ఉచితంగా పరీక్షలు చేయించుకోవాలని నిర్వాహకులు సూచించారు. ఈ శిబిరంలో సుమారు 53 రకాల పరీక్షలను ఉచితంగా చేసి, అవసరం ఉన్నవారికి మందులు పంపిణీ చేస్తారని పేర్కొన్నారు.

## పోగుల సంజీవకు ఎమ్మెల్యే పరామర్శ

గీసుగొండ, నవంబర్ 5: గ్రేటర్ 16వ డివిజన్ గరీబ్‌నగర్ కాలనీ చెందిన పార్టీ డివిజన్ అధ్యక్షుడు పోగుల సంజీవ అనారోగ్యంతో వరంగల్ ఎంజీఎం దవాఖానలో చికిత్స పొందుతున్నాడు. విషయం తెలుసుకున్న పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఆదివారం దవాఖానకు వెళ్లి ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. బాధితుడికి మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను కోరారు. ఆయన వెంట నాయకుడు సుంకరి శివకుమార్ తదితరులు ఉన్నారు.

## విశ్వరూప సభను విజయవంతం చేయాలి

ఆత్మకూరు, నవంబర్ 5 : హైదరాబాద్‌లో ఈ నెల 11న జరిగే మాదిగల విశ్వరూప మహాసభకు పార్టీలకతీతంగా లక్షలాదిగా తరలివచ్చి విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు సుకుమార్ కోరారు. ఆదివారం ఆత్మకూరు మండలం పెద్దాపురం గ్రామంలో మహా సభ కరపత్రాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో సంఘం గ్రామ అధ్యక్షుడు ఎలుకటి అనిల్, నాయకులు ఒర్రె ప్రశాంత్ పాల్గొన్నారు.